ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No 215 TUESDAY 8th NOVEMBER 1949 వెల ఒకఅణా } Founder: K. NageswaraRao

ఆంధ్రజిల్లాల్లో తుపాన్ భీభత్సం: అసెంబ్లీలో విరామ తీర్మానం

"మక్తాకోసం భూస్వాములు కౌలుదార్లను బాధించకుండా ప్రత్యేకఆర్డినెన్సుఅవసరం"

తుపాన్ ప్రాంతప్రజలకు సహాయం: ప్రభుత్వకర్తవ్యంపై రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య రంగా ప్రకటన

విజయవాడ, నవంబరు 5: "భూములను, తోటలను కవులుకు తీసుకొని తుపానువల్ల నష్టపడిన రైతులకు సహాయకంగా, భూస్వాములు ఆ రైతులను మక్తా కొరకు నిర్బంధించరాదని ప్రభుత్వం వెంటనే ఒక ప్రత్యేక ఆర్డినెన్సును జారీచెయ్యవలెను, భూస్వాములు యీ సంకటస్థితినుండి బయటపడటానికి సహాయకంగా 'మారటోరియం' ప్రకటించవలెను." అని 4 రోజులపాటు తుపాను వల్ల విపరీతంగా నష్టపడిన జిల్లాలైన కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరిజిల్లాలలో పర్యటించి నిన్నసాయంకాలం విజయవాడ చేరుకున్న ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా గారు ఒక ప్రకటన చేస్తున్నారు.

రంగాగారు, దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారితో కలసి తుపాను బాధిత ప్రాంతాలలో పర్యటించి నిన్న సాయంకాలం యిక్కడకు వచ్చారు. వారు కొన్నిచోట్ల బస్సులమీద, ఎడ్లబండిమీద, అనేకచోట్ల కాలినడకను పర్యటించవలసి వచ్చింది. పైమూడు జిల్లాలలో బసంగిపంట పూర్తిగా నష్టమైపోయింది. మిగిలిన పంటలు 50% నుండి 75% వరకు నాశనమై పోయినవి. పశ్చిమగోదావరిజిల్లాలో దాదాపు 100 మంది, తూర్పుగోదావరిజిల్లాలో 300 మంది తుపాను తాకిడికి ప్రాణాలు కోల్పోయారు. పైమూడు జిల్లాలలోను అనేక ఇండ్లు, పెద్ద పెద్ద భవనాలు కూడ ధ్వంసమై పోయినవి. అమలాపురం తాలూకాలో 1½ కోట్లు, రాజోలు తాలూకాలో కూడ దాదాపు అదే మొత్తం ఆస్తి నష్టమైనదని రెవిన్యూ అధికార్ల అంచనా.

రంగాగారిట్లు అన్నారు. "మేము అధికంగా నష్టపడిన అమలాపురం, రాజోలు తాలూకాలలో పర్యటించాము. తుపాను తాలూకాలలో ఎంత నష్టం కలిగినదో చూసి దిగ్భ్రాంతులమైనాము. రైతుల, వ్యవసాయకూలీల బాధలు వర్ణనాతీతం. వారు ఏదో విధంగా జీవితాన్ని కూడ దీసుకొని బతకటానికి గాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. కృష్ణా జిల్లాలలో సంభవించిన ఆస్తి నష్టం 8 కోట్లు యితే పశ్చిమగోదావరిలో 6 కోట్లు, తూర్పుగోదావరిలో 4 కోట్లు నష్టం సంభవించింది.

ఈప్రాంతంలోని చెరువులన్నీ ధ్వంసమై పోయినవి. చెరువుకట్టలన్నీ తెగిపోయి నీరు బయటకు ప్రవహించి చుట్టుప్రక్కల గ్రామాల నన్నిటినీ ధ్వంసంచేసింది. పి. డబ్ల్యు. డి. శాఖవారు తగుచర్యతీసుకొని యీ కట్టలను పునర్నిర్మించకపోయినట్లయితే రైతులు వచ్చే సంవత్సరంకూడ పంటలు పండించటం సాధ్యంకాదు.

పంటలు ఇల్లు వాకిళ్లు పశువులు సర్వమూ నాశనమైపోయిన యీ పరిస్థితిలో, కవులుకు తీసుకొన్న భూములకు, తోటలకు కవులు ఏవిధంగా చెల్లించగలమని రైతులు ఆందోళనపడుతున్నారు. ఎరువులకొరకు, విత్తనాలమీదవారు పెట్టిన డబ్బంతా బురదలో పోసిన పన్నీరయింది. శ్రీరక్షమకూడ దక్కకుండా పోయింది. ఈ ప్రాంతంలో పశువుల మరణం విపరీతంగా వుంది. వేలకొలది మరణించినవి. ఇతరజిల్లాలనుండి తక్కువధరకు వీరికి పశువులను సప్లయిచెయ్యాలసియున్నది. రైతులకు, వ్యవసాయకూలీలకు సంపూర్ణమైన సహాయం చెయ్యటానికి ప్రభుత్వానికి సాధ్యంకాదన్న విషయం మాకు తెలుసును. కాని సకాలంలో కొంత సహాయం చెయ్యటానికి పూనుకోవచ్చును. ఉదాహరణకు, వ్యవసాయ పనిముట్లు, ఎద్దులు, విత్తులు, మొదలైనవాటిని కొనుగోలు చేసుకోవటానికి రైతులకు ఋణం

(3 వ పేజీచూడుము)

తూర్పు పంజాబ్ వ్యవహారాలు

న్యూఢిల్లీ, నవంబరు 6: తూర్పు పంజాబ్ ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవ సిమ్లానుంచి బయలుదేరి నేడిక్కడికి వచ్చారు. సర్దార్ పటేల్ను కలుసుకొనేందుకు, యీయన యిక్కడనుంచి పిలని ప్రయాణమై వెళ్లారు.



అఖిలభారతకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు, తూర్పుగోదావరిజిల్లాలోని తుపాను బాధితులను చూచుటకు రాజమహేంద్రవరం వెళ్లిన సప్పటి దృశ్యం.

తూ. గో. జిల్లా సముద్రతీరంలో 10 అ.ల ఎత్తు కెరటంచేసిన ధ్వంసం

కళా వెంకట్రావుగారి వివరణ: తక్షణ సహాయం: ప్రభుత్వానికి సూచనలు

రాజమహేంద్రవరం నవంబరు 5: ఈ నెల 2,3,4 తేదీలలో తూర్పు గోదావరి జిల్లా రాజోలు, అమలాపురం తాలూకాలలో తుపానునష్టమును పరిశీలించిన అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారిట్లు ప్రకటించుచున్నారు:

"నేను యీ జిల్లాలో రాజోలు, అమలాపురం తాలూకాలను, చల్లపల్లి, కొమరగిరిపట్నం, అంతర్వేది, సఖినేటిపల్లి, మున్నగు సముద్ర ప్రాంతాలను చూచితిని. ఈ ప్రాంతాల వైశాల్యం 180 చదరపు మైళ్లు, సముద్రమునుండి బ్రహ్మాండమైన కెరటమువచ్చి యీ అన్ని ప్రాంతములను ముంచివేసినది. ఆ కెరటముల ఎత్తు 10 అడుగు లున్నదనీ, సుమారు 3 గంటల వరకు నీరు తగ్గలేదనీ, యిది అసాధారణ విషయమనీ అచ్చటిప్రజలు చెప్పిరి. వరి సుబ్బులుకోసి పొలాలలో కుప్పవేయగా అవన్నీ కొట్టుకుపోయినవి. ఈ కెరటం మూలాన నూటికి 90 వంతులు ధాన్యపు గింజలలోపలిగింజలన్నీ రాలిపోయి పొల్లు మాత్రం మిగిలింది. పైగా అనేక పేద ప్రజల గుడిసెలు నిర్మూలమైపోయినవి. సుమారు 50 మంది కొట్టుకొనిపోయినట్లు అంచనావల్ల తెలినది. లెక్కలేనన్ని పశువులు కొట్టుకుపోయినవి. విపరీతంగా వీచిన గాలివల్ల తోటలన్నీ నాశనమైపోవుట తటస్థించినది. మలబారు తర్వాత కొబ్బరి పంట విస్తారంగాకల యీ ప్రాంతంలోని వేల ఎకరాల తోటలలోని చెట్లన్నీ రకరకాలుగా కూలిపోయినవి. అనేక చెట్లు వేళ్ళతో సహా పడిపోయినవి.

ప్రతి సంవత్సరము యీ ప్రాంతం నుండి వేలకొద్దీ టన్నుల ధాన్యం ఎగుమతి అవుచుండెడిది. ఈ కష్టసమయంలో అచ్చటివారు తిండి గింజలకొరకు చాల ఆందోళన చెందుతున్నారనీ, అవసరమున్నవారికి ధాన్యం అమ్ముటకు తగు ఏర్పాట్లు చేయుచున్నామని ఈ ప్రాంతములోని తాశిల్దార్లు చెప్పిరి.

నేనిచ్చటకు వచ్చినసంగతి తెలిసి వేలకొద్ది ప్రజలువచ్చి అతిత్వరగా తిండి గింజలు, ఎరువులు, కొంతధనము ముఖ్య

(3 వ పేజీ చూడుము)

ప్రభుత్వవైఖరి చర్చకు ప్రత్యేకం ఒకరోజు ఏర్పాటు: సభానాయకుని సమ్మతి

శాసనసభ కాంగ్రెస్ పక్షసానుభూతిప్రకటన

చెన్నపట్నం, నవంబరు 7: రాష్ట్రశాసనసభ నేడుదయం స్పీకరు జె. శివషణ్ముగంపిళ్లెగారి అధ్యక్షతను సమావేశమయ్యెను. ప్రశ్నల కాలానంతరము శ్రీ పిఠాపురం యువరాజాగారు "ఆంధ్ర జిల్లాలలో తుపాను బాధితులకు ప్రభుత్వమువారు తగు సహాయము చేయలేకపోవుటను చర్చించుటకు సభాకార్యక్రమమును వాయిదా వేయవలెను" అని ఒక తీర్మానమును ప్రతిపాదించగా ఈ విషయమును చర్చించుటకు ఒకరోజును ప్రత్యేకించవలెనని వేరొక సభ్యుడు సూచించెను. ఈ సూచనను సభానాయకులు శ్రీ బెజవాడ గోపాల రెడ్డిగారు అంగీకరించిరి. అంతట పిఠాపురం యువరాజాగారు తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొనిరి.

నిన్న సాయంత్రము శ్రీ కుమారస్వామి రాజాగారి అధ్యక్షతను జరిగిన కాంగ్రెస్ పక్ష సమావేశములో తుపానువల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించివచ్చిన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు తుపాన్ నష్ట వివరములను సభ్యులకు నివేదించిరి.

నాయకుడు కుమారస్వామి రాజాగారు ప్రతిపాదించగా ఆంధ్రదేశములో తుపాను బాధితులయెడ సానుభూతి తెల్పుచు, సహాయార్థము సానుభూతి సూచకముగా 500 రూపాయలు ఇవ్వవలెనని తీర్మానించబడెను.

ప్రధానమంత్రిగారు పల్లి స్వయంగా చూడాలని పల్లో సత్యనారాయణగారు సూచించిరి, ఇతర మంత్రులు చూచి రనియు, ప్రభుత్వమువారు చేయవలసింది చేయుదురనియు, ప్రధాని జవాబు చెప్పెను.

కమ్యూనిస్టు దౌర్జన్యాలకు గురియైనవారికి పరిహారం

మదరాసు, నవంబరు 7: కృష్ణా, గుంటూరు జిల్లాలలో కమ్యూనిస్టు దురంతములకు గురియైనవారందరికీ, వారి చేతుల్లో దుర్మరణమునకు పాలైనవారి కుటుంబములకు ప్రభుత్వము సహాయము ఏమీ ఇవ్వదని నేడు అసెంబ్లీలో శ్రీ పస్నులకంటి రాఘవయ్యగారి ప్రశ్నకు జవాబు ఇచ్చుచూ ప్రధాని బహులు న్యాయమంత్రి తెలిపిరి.

శ్రీ రాఘవయ్య: పోలీసువారి అజాగ్రత్తవలన కమ్యూనిస్టు దురంతములు జరుగుచున్నవిగదా?

స: గౌరవసభ్యుని అభిప్రాయము సరికాదు. ఒక సభ్యుని ప్రశ్నకు సమాధాన మిచ్చుచు పరిహారము ఇచ్చే విషయం కేసునుబట్టి నిర్ణయించబడుతుందని మంత్రిగారనిరి.

శ్రీ రాఘవయ్య: సహాయ మిచ్చుట ప్రభుత్వమునకు ఆచారమేగదా. ఈ సందర్భములో వచ్చిన చిక్కుఏమి, ఇవ్వకుండుటకు కారణమేమి?

స: కేసు ప్రత్యేకతనుబట్టి ఇచ్చెదము. ప్రభుత్వము ఈ విషయం ఆలోచించ లేదనుకోవటం తప్పు.

15-వ తేదిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

మదరాసు, నవంబర్ 7: సర్దార్ వల్లభాయిపటేల్ నివాసంలో కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నవంబర్ 15-వ తేదీ ఉదయం 8-30 గంటలకు జరుగుతుందని ప్రధాన కార్యదర్శి కళా వెంకట్రావు గారు నేడు ప్రకటించారు. సభ్యులందరూ ఈ ప్రకటననే పిలుపుగా యెంచి హాజరు కావలసి వుంటుందని కూడా వీరు కోరుతున్నారు.

ప్రాచ్య పాశ్చాత్య రాజ్యాల మధ్య దృఢతర సంబంధాలు

తనపర్యటనఫలితంగా ఏర్పడగలవని ప్రధాని నెహ్రూ విశ్వాసం

న్యూయార్క్, నవంబర్ 6: అమెరికాలో తనపర్యటనవల్ల ప్రాచ్యపాశ్చాత్య రాజ్యాలమధ్య స్నేహ సంబంధాలు దృఢతరం కాగలవని తాను ఆశిస్తున్నట్లు భారత ప్రధాని పండిత నెహ్రూ నేడిక్కడ వెల్లడించారు.

"మీ రాకవల్ల ప్రాచ్యపాశ్చాత్య ప్రపంచాలమధ్య సంబంధాలు దృఢపడి అభివృద్ధి అయ్యే అవకాశం ఉన్నదా?" అని వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, "ప్రాచ్యప్రపంచమంటే ఆసియా అనే మీ ఉద్దేశ్యం అయితే సంబంధాలు అభివృద్ధి కాగలవనే చెప్పగలను," అన్నారు.

పండిత నెహ్రూ లండన్ ప్రయాణసన్నాహాల్లో ఉన్నాడు. మంగళవారం పొద్దుటికి ఆయన అక్కడకు చేరుకోవలసి ఉన్నది.

ఆసియా, పాశ్చాత్య ప్రపంచాల సంబంధాల విషయమై ఆయన ఈ విధంగా వివరించారు "ప్రాచ్య, పాశ్చాత్య సంబంధాలనుగురించి అమెరికా నన్ను నేరపార్లు ప్రశ్నించారు. చాలమందికి ప్రాచ్యం అంటే వేరేఅభిప్రాయం ఉన్నట్లున్నది. ప్రాచ్యం అంటే ఆసియా అనే మీ ఉద్దేశ్యం ఐతే నారాకవల్ల ప్రాచ్య పాశ్చాత్య ప్రపంచాలకు సంబంధాలు అభివృద్ధికాగలవని నా నమ్మకం" అని ఆయన అన్నాడు.

పండిత నెహ్రూ ఈ వేళ ఉదయం ఈజిప్టు రాయబారి కమాల్ అబ్దుల్ రహీం, ఇండియా లీగ్ అధ్యక్షుడు సర్దార్ జె. జె. సింగ్, ఫిలిప్పైన్స్లో మాజీఅమెరికన్ రాయబారి మెక్నట్, మొదలైన 6 గురు ప్రముఖులకు దర్శనమిచ్చి సంభాషణలు జరిపాడు.

మధ్యాహ్నం నుంచీ 3 గంటలసేపు మాస్కోలో అమెరికా రాయబారిగా పనిచేసి ఇప్పుడు ఛేస్ట్బాంకి అధిపతిగా ఉన్న జోసెఫ్ డేవిస్తో కలిసి ఆయన విహారనౌకలో జలవిహారం చేశాడు. పండిత నెహ్రూతోపాటుగా ఆయన కుమార్తె సోదరి ఉన్నారు. ఈ 26 రోజులపర్యటనలోనూ పండిత నెహ్రూ అమెరికా కెనడాలకు అడ్డంగా 10 వేలమైళ్ళు ప్రయాణం చేశాడు.

రష్యాకు సమ్మతం మానవ కళ్యాణానికి శాంతి అని, నాసోవియట్ రష్యాతో సన్నిహిత సహకారానికి తప్పించి ప్రత్యేక కలలు నేను యథార్థమైనవని తీర్మానించటం తెలిపాడు.

రష్యాకు సన్యెట్సెన్ సతి శుభకాంక్ష

శాన్ ఫ్రాన్సిస్కో, నవంబరు 6:— సోవియట్ రష్యాలో జరిగిన అక్టోబరు విప్లవం 32.వ వార్షికోత్సవ సందర్భమున, సన్యెట్ సెన్ సతి మార్షల్ స్టాలిన్కు శుభాకాంక్షలను పంపినట్లు, పెకింగ్ కమ్యూనిస్టు రేడియో ప్రకటించింది.

సామర్లకోట - వాల్తేరు మధ్య రైళ్లరాకపోకలు

రేపటినుండి జరిగే సూచన

చెన్నపట్నం, నవంబరు 7: సామర్లకోట-వాల్తేరుల మధ్య మార్గం బాగుపడి రైళ్ళ రాకపోకలు రేపటినుంచీ జరుగ వచ్చుననీ, ఇవ్వాళ ఇక్కడ బయలుదేరే కలకత్తా మెయిలు, కలకత్తానుంచి రేపు వాల్తేరుచేరే మద్రాసు మెయిలు పర్యాయ గమ్యస్థానాలు చేరవచ్చుననీ ఎం. ఎస్. ఎం. రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు ప్రకటించారు.

నిన్న ప్రొద్దున విజయవాడనుంచి మద్రాస్ బయలుదేరిన గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్ ఇంజను పట్టాలు తప్పడంవల్ల ప్రయాణానికి కలిగిన అవరోధం మధ్యాహ్నానికి తొలగుతుందనీ ఇంతవరకూ అటునుంచి, ఇటునుంచి వచ్చే బండ్లలోని ప్రయాణీకులను ఒక దాంట్లోనుంచి ఇంకోదాంట్లోనికి మార్చడమయినదనీ కూడా ఆ ప్రకటనలో ఉంది.

కలకత్తాలో 8 సార్లు బాష్పవాయు ప్రయోగం

8 గురి నిర్బంధం

కలకత్తా, నవంబరు 6: ఈ వేళ సాయంత్రం కలకత్తా పోలీసులు ఉత్తర కలకత్తాలోని కారన్వాలిస్ వీధిలో చట్టవిరుద్ధంగా పోతున్న ఒక ఊరేగింపుపై 8 సార్లు బాష్పవాయువు ప్రయోగించారు. ఆ తరవాత జరిగిన గలభాలో గుంపులోని వారు పోలీసులపై అనేకమారులు బాంబులు విసిరారు. అయితే ఎవరికీ అపాయం జరగలేదు. ఈ సందర్భంలో ఎనమండుగురిని నిర్బంధించారు.

కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నడుస్తున్న ఒక సమావేశంలో విద్యార్థులు, కార్మికులు సమావేశమై సాయంకాలం ఒక ఊరేగింపు బయలు దేరతీశారు. అయితే ఈ మధ్య కలకత్తాలో జరిగిన ఘటనవల్ల 48 గంటల తరవాత నగరంలో 144 సెక్షను అమలులో ఉన్నది. అందుచేత పోలీసులు రిక్త కాగానే ఊరేగింపులోని వారి నందరినీ చెదరి పోవలసిందని ఆజ్ఞాపించారు. ఆ గుంపులోనివారు చెదరి పోనందువల్ల పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారని తెలుస్తున్నది.

ఈ వేళ ఉత్తర కలకత్తాలో బాంబు పేలడంవల్ల ఏసరికి బలమైన గాయాలు తగిలాయి. ఈ దెబ్బ తగిలిన వారినందరినీ ఇంకిమున్ మెడికల్ కాలేజి హాస్పిటలుకు చేర్చారు. ఈ అయిదుగురిలోను ఒకరి పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉన్నదని తెలుస్తున్నది.

తెనాలి మ్యునిసిపాలిటీ రద్దు

మదరాసు, నవంబరు 7: ఒక్క మ్యునిసిపాలిటీ రద్దు చేయుబడెను. అది తెనాలి మ్యునిసిపాలిటీ అని నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చిరి.

మంత్రిగారు పదవి స్వీకరించిన తరువాత ఎన్ని మ్యునిసిపాలిటీలు రద్దు అయినవని జనాబ్ మహమ్మద్ ఇస్మయిల్ ప్రశ్నకు జవాబుగా, పై సమాధానము ఇవ్వబడెను.

ఉప ప్రశ్నలకు సమాధాన మిచ్చుచూ మినిట్ బుక్ లు దగ్ధుట మొదలగు పరిపాలనా అక్రమములు జరుగుట వలన తెనాలి మ్యునిసిపాలిటీ రద్దు చేయుబడినదనిరి.

ఇదే స్థితిలో వున్న ఇతర మ్యునిసిపాలిటీలను బయటపెట్టి దీనిపై చర్యతీసుకొనుట జోక్యము తీసుకొనుట కాదా యని శ్రీ రాఘవయ్యగారు అడిగిన ప్రశ్నకు అభిప్రాయము సరికాదని మంత్రిగారు జవాబు ఇచ్చిరి.

ఆంధ్రదేశం ఆరు జిల్లాలలో పెను తుపాను భీభత్సం

నదులు, చెరువులు తెగబడడంవల్ల పంటలకు సర్వనాశనం:

తలదాచుకో వెరవులేక పేదప్రజల అవస్థలు

తక్షణం సహాయంగురించి స్థానికప్రముఖుల ప్రకటనలు:

గుంటూరుజిల్లాలో జన, పశు, పైరునష్టం వివరాలు

ఆంధ్రజిల్లాలు కొన్నిటిలో ఇటీవల వచ్చిన పెనుతుపానువల్ల కలిగిన నష్టం గురించి జిల్లాలవారీగా, విలేఖరులు పంపినవార్తలు, ఆయా ప్రముఖులు చేసిన ప్రకటనలూ ఈ దిగువ ప్రకటితమైనవి:

ఉత్తర విశాఖజిల్లా

చికాకోల్: ఎం. ఎల్. ఎ. [illegible] స్వామిగారిచేసిన ప్రకటన చెబుతూ. విపరీత [illegible] వల్లపు ప్రాంతాలన్నీ జలమయమైపోయాయి. ఈ పట్నం వీధులలో రెండు రోజుల పైచిలుకు నీళ్ళు నిలిచినవి [illegible]

దక్షిణ విశాఖ జిల్లా

విశాఖపట్నం: [illegible] (ఎం. ఎల్. ఏ.), [illegible] (ఎం. ఎల్. సి.), [illegible] (ఎం. ఎల్. ఏ.), [illegible] జిల్లా కలెక్టరు గారిదగ్గరకు [illegible]

[illegible]

నీటిపాలు అయినటువంటి [illegible] నీటికట్టున్నా, కోటవురట్ల వీటి [illegible] పూర్తిగా [illegible] పోయినవి. వీనికి మరమ్మత్తులు వెంటనే చేయించవలెను.

[illegible], నారాయణరాజుపేట, [illegible] అగ్రహారం, [illegible] గ్రామాలలో పంటలు పూర్తిగా పాడైపోయినవి. నారాయణరాజుపేటలో సుమారు 60 యిండ్లున్నూ, [illegible] పేటలో 12 యిండ్లున్నూ, కూలిపోయినవి. ఆగ్రామాలలో పంట నష్టము, యితర నష్టములు సుమారు రూ 2,00,000/-లకు పైగా యుండునని భావించుచున్నారు. ప్రాణ నష్టములుమాత్రం లేవు.

తూర్పు గోదావరిజిల్లా

పిఠాపురం, నవంబరు 1: ఈ తాలూకాలోని ఇసుకపల్లి గ్రామం అక్టోబరు 26 నుండి 29 వరకు కనివిని ఎరుగని తుపాను, వరదదెబ్బకు విపరీత నష్టానికి గురి అయినది. [illegible] ఎకరాల పంట నీటి ముంపుతో నాశనమైనది. హరిజనుల, అరుంధతీయుల కొంపలు 90 కూలిపోయి 300 మంది [illegible]

[illegible]

అమలాపురం: తాలూకా కాంగ్రెస్ [illegible] జిల్లా [illegible]: ఇటీవల పెనుతుపానుగాలి వలన అమలాపురం, రాజోలు తాలూకాలకు అపారనష్టం కలిగింది. ఇంత భీభత్సం 60 సం॥ల లోగా యెరుగమని పెద్దలు చెప్పుచున్నారు. 27 రాత్రి 12 గం॥లకు సముద్రము సుమారు 15 అడుగుల ఎత్తున పొంగి, [illegible] పట్నం, [illegible], చల్లపల్లి [illegible] మొదలగు సుమారు 15 గ్రామములు కొట్టుకొని పోయినవి. వేలకొలది పశువుల శవాలు కొట్టుకొనివచ్చినవి. [illegible]

[illegible]

పశ్చిమ గోదావరిజిల్లా

అత్తిలి: గాలివానవల్ల ఇక్కడ అధిక నష్టము కల్గినది. [illegible] నష్టము వాటిల్లినది. గ్రామములో వున్న [illegible] పేదప్రజలు, మధ్యతరగతులవారికి చాలానష్టము కల్గినది. కొన్ని పశువులు, మేకలుకూలి చనిపోయినవి. [illegible] 75 [illegible] యాలు నష్టముండును. [illegible]

కృష్ణా జిల్లా

[illegible]

ములు నష్టపడినట్లు కలెక్టరుగారు వివరించారు.

భట్టిప్రోలు, రేపల్లె గ్రామాలను అవతల [illegible] ప్రవహించు ప్రదేశమంతా, అప్పాపురం ప్రాజెక్టు ప్రదేశమంతా గూడ మునిగి పోయింది. తెనాలి, రేపల్లె తాలూకాలలోని [illegible] ప్రవహించు ప్రదేశమంతా మునిగిపోయింది. [illegible] కొండ, నల్లపాడు, బండారుపల్లి, మొదలగు గ్రామాల్లో పైనరు యిద్రి గేదెలు [illegible] పోయినవి.

[illegible] డి. [illegible] డైరెక్టరు [illegible] జిల్లాలో నష్టపడిన ప్రదేశాలు పర్యటించి, పంటకు [illegible] ఎక్కువనష్టం ఉండును అని అభిప్రాయపడ్డారు. జిల్లాలో [illegible] 8),030 యకరాలమీద యకరానికి కనీసం ఒకటి రెండు బస్తాలన్నా పంట తగ్గుతుందని జిల్లా కలెక్టరుగారు అభిప్రాయం తెలియజేశారు.

నష్టపడిన ప్రదేశాలకు [illegible] ఆరు అణాల పంటకు పూర్తి రెమిషను, 8 అణాలనుంచి 8 అణాల పంటకు సగం రెమిషను తాము సిఫార్సు చేసినట్లు తెలియజేశారు. నష్టపడిన గ్రామాదులలో యింటి మరమ్మత్తు కొరకు రు 10/-లు రొక్కంకూడ అవసరమైనట్లును [illegible] డివిజనలు ఆఫీసర్లను, [illegible] వెంటనే పనికి పూనుకొని [illegible]

గుంటూరు జిల్లా

[illegible]

తుపానువలన నష్టపడి, గృహములులేక బాధపడుచున్న పేదప్రజానీకాన్ని నష్టపడిన ప్రాంతాలను స్వయముగా చూచి జిల్లా కలెక్టరు ప్రభాకరరావుగారు గారితో విన్నవించి ప్రభుత్వంవారు సహాయము గావింపవలసినదిగా కోరి [illegible] వరదబాధితుల సహాయనిధినుండి జిల్లాకలెక్టరుగారు 53 బస్తాల బియ్యం 7,200 ల ధనం యిచ్చినారు. ఆ బియ్యం, ధనము [illegible] కలసి అన్ని వార్డులలో పడిపోయిన గృహములవారికి ఒక్కొక్కరికి 10-0-0 ల చొప్పున ధనమున్నూ బియ్యమున్నూ పంచిపెట్టిరి. యీ సందర్భంలో [illegible] వాలంటీర్లు [illegible] ఉద్యోగులు తగిన సహాయము గావించిరి. అన్ని వార్డులలోను రాత్రి ప్రొద్దు పోవువరకూ వాలంటీర్లు తిరిగి [illegible] కుల పేటలలోను మునిసిపల్ స్థాలింజర్లు నివసించు ప్రాంతములలోను బియ్యం డబ్బు సహాయము గావించిరి మొత్తం 720 గృహాలు పడిపోయినవి.

[illegible]పురం: గాలివానవల్ల ఈగ్రామములో 100 యిండ్లు పడిపోయినవి. 50 పశువులసావిళ్లు పడిపోయినవి. 300 యకరములకంది, మిరప, పైరు పోయినవి. జొన్న, పులక, కూడా మట్టిలో కలసి పోయినవి. పశువులు మట్టలువిరిగి [illegible] గాలికి [illegible] పంటలో సగం పూర్తిగాపోయి [illegible] వున్నట్లు తేలినది.

[illegible]: తుపానువల్ల ఈ గ్రామములోను, [illegible]పేట, [illegible]పేట గ్రామములలోను చీరగిరిలు యిండ్లన్నీ పడిపోయి కొట్టుకొనిపోయినవి. గుంటూరు-[illegible] 4 అడుగుల నీరు ప్రవహించి రాకపోకలకు [illegible] ఆటంకము కలిగినది. ఆ మురుగు నీటి ప్రమాదంవల్ల వరిపైరు అంతా మునిగిపోయినది. లేత పొట్టపోసుకున్న వరి పైరంతయూ మురిగిపోయినది. పశువులు, కోటలు, కంది చెట్లు చచ్చిపోయినవి. షుమారు రెండు లక్షలవరకూ నష్టము సంభవించినది.

[illegible]: తుపానువల్ల ఈ గ్రామములో చాలా యిండ్లు పడిపోయినవి. 4 వేల యకరముల మాగాణి పంట నష్టమైనది. [illegible] పొగాకు [illegible] పడిపోయినవి. [illegible] పశువులకు మేత లేకుండా పోయినది. వీధులన్నీ జలమయమై [illegible]. ఈ వరదనీరు షుమారు 15 రోజులవరకూ కూడా తగ్గిపోదని అంటున్నారు. గ్రామానికి యింతటి నష్టము వాటిల్లుటకు కారణము, గుంటూరు తాలూకాలోని మురుగు నీరంతయూ [illegible] మూలముల నుండి పోవలసి యుండుటయే. హైలెవెల్ ఛానల్ వచ్చినప్పటినుండి ప్రతిసంవత్సరం [illegible] భూములు మురిగిపోయి పంటలు నష్టమైనప్పటికి ప్రభుత్వ మేమియూ జోక్యము కలిగించుకొనుట లేదు. కావున వెంటనే ప్రభుత్వంవారు మురుగుపోవుటకు తగిన ఏర్పాట్లు చేయునిచో [illegible] మున్ముందు [illegible] కలదని రైతులనుచున్నారు.

గంటల పంచాంగం

విరోధి సం॥ కార్తీక బ॥ ద్వితీయ 1949 సం॥ నవం॥ 8 మంగళవారం ... ద్వితీయ ఉ 6-48 ... 8-51 వర్జ్యం ప 12-7 ల 1-52 వ

బు॥ తృతీయ నవం॥ 9 బుధవారం బు॥ తృతీయ ప 8-19 మృ రా 10-39 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

విరోధి సం॥ కార్తీక బ॥ ద్వితీయ

మంగళవారం

ఆంధ్రరాష్ట్రనిర్మాణం: తమిళుల ఆత్రము

నూత్న రాజ్యాంగము అమలు జరుగుటకు పూర్వమే చెన్న రాజధానియందలి వివిధ భాషాప్రాంతములను, ముఖ్యముగ ఆంధ్రభాషాప్రాంతమును ప్రత్యేక రాష్ట్రముగ ఏర్పాటు చేయవలెనని నాయకత్రయ నివేదిక వెలువడినప్పటి నుండియు తమిళనాయకులు ఉద్యమించుచున్నారు...

...సుబ్బారావుగారు ... అంగీకరించుట అవశ్యము.

తమిళ సరిహద్దు సంఘము వారు తిరుపతివరకు తమిళ దేశమని తీర్మానించిన, ఆంధ్ర సరిహద్దు సంఘము వారు తంజావూరువరకు ఆంధ్ర దేశమేనని తీర్మానము చేయగలుగు. ఇట్టి తీర్మానములు సమస్యను పరిష్కరింపకపోగా, అట్టి పరిష్కారమును దుర్లభము చేయును. ఈ విషయమును తమిళ, ఆంధ్రసంఘములందలి తీవ్రవాదులు గమనించుట యవసరము. గత మాసమధ్యలో తెన్నేటి విశ్వనాథముగారు చెన్నపట్టణ సమస్యను దీర్ఘముగ చర్చించి "తమ ప్రత్యేక రాష్ట్ర ఉద్రేకములను పెంచుకొనరాదు. చెన్నపట్టణములో ఇంతవరకు కలిసియున్న వారు ఇక మీదట కూడ ప్రత్యేక రాష్ట్రముగా నున్న చెన్నపట్టణములో కలిసియే యుందురుగాక" యను ఒక విజ్ఞాపనమును చేసియుండిరి. ఆ వైఖరి ఇరుపక్షములకు అనుసరణీయమే.

...

...దుష్ప్రచారమును ఖండించుటకేగాక, బలముగల ఎదురు వాదమును తయారుచేసు కొనుటకును ప్రత్యేకాంధ్రప్రభుత్వ మేర్పడుట అవసరము.

ఈజిప్ట్ పార్లమెంట్‌ను రద్దుచేసే సూచన

అజ్మాయిషీ ప్రభుత్వ ప్రధాని ప్రకటన

కెయిరో, నవంబరు 6: ఈజిప్షియన్ పార్లమెంటును రద్దు చేస్తూ కేటికాల్రో ఫరూక్ రాజు ఒక ప్రకటన చేయగలరని ప్రధాని సిర్రీపాషా నేడు వెల్లడిచేశారు.

ఈజిప్టులో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో ఇంకా తెలియదు. అయినా జనవరిలో జరుగుతాయని చాలామంది అనుకుంటున్నారు.

ప్రస్తుతం ఈజిప్టులో అధికారాన్ని వహిస్తున్న అజ్మాయిషీ ప్రభుత్వానికి సిర్రీపాషా ప్రధాని.

నవంబరు 3 వ తేదీనాడు సిర్రీపాషా ఏ పార్టీతోను సంబంధంలేని స్వతంత్రులతో ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు.

ఇవాళ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం తాను ఏర్పాటు చేసిన మంత్రివర్గం ఎలెక్టోరల్ రిఫారం బిల్లును ఆమోదించినట్లు ప్రకటించారు.

ఇంతకుముందు దీనిమీద చేసే తీవ్ర వాదోపవాదాలు జరిగి మిశ్రమ మంత్రివర్గం రాజీనామా ఇవ్వడానికి వచ్చింది.

ఈ బిల్లు దేశంలో నియోజక వర్గాలను కూడా సవరించవారికి ప్రభుత్వానికి అధికారమిస్తుంది.

పాకిస్తాన్‌గోధుమ కొనుటకు భారత ప్రభుత్వ నిరాకరణ?

కరాచి, నవంబరు 6: పాకిస్తాన్ పంపిస్తానన్న 175000 టన్నుల గోధుమలను కొనుటకు ఇండియా నిరాకరించినట్లు సూచిగా తెలుస్తున్నది. ఈ ఏడు పాకిస్తాన్ 5 లక్షల టన్నుల గోధుమలను ఎగుమతి చేయగలస్థితిలో ఉన్నది ... 175000 టన్నుల గోధుమలు ...

అజ్ఞాతవాసంలోని కమ్యూనిస్టుల అరెస్టు

రహస్య సమావేశంపై పోలీసుల దాడి

బొబ్బిలి, నవంబరు 4: ...

గూడ్సుబండి పట్టాలుతప్పి ఇద్దరి మరణం

...

"సంకుచిత మత దురభిమాన నిర్మూలనే గురునానక్ ప్రబోధలక్ష్యం"

సిక్కుమత ప్రవక్త జన్మదినోత్సవ సందర్భంలో రాజాజీ ఉద్బోధ

వివిధమతాల సారాంశం ఒకటేనని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 6: "మతము యుద్ధవివాదముకాగూడదు. మతము గర్వమునకు, ద్వేషమునకు, వివాదములకు, రక్తపాతమునకు కారణము కాగూడదు. అది ప్రేమ, దయ, మిత్రత్వము పురిగొల్పవలెను. మానవులందరిలోను సహకారభావమును పురిగొల్పవలెను." అని గవర్నరు జనరలు శ్రీ సి. రాజగోపాలాచారిగారు గురునానక్ జన్మదినోత్సవము సందర్భమున ఇక్కడ ఉపన్యసించుచు చెప్పిరి.

చక్కగా నలంకరింపబడిన పందిరిలో ఆహ్వాన సంఘసభ్యులే 200 మంది వివిధ మతములకు చెందిన అతిథులు 500 మంది సమావేశమై యుండిరి. ఢిల్లీ పౌరుల పక్షమున సర్దార్ హర్బాన్ సింగు గారు గవర్నర్ జనరలుకు గురునానక్ జీవితమునకు సంబంధించిన 7 చిత్రములుగల పుస్తకమును సమర్పించినప్పుడు అందరు హర్షనినాదములు గావించిరి.

రక్షణశాఖమంత్రి సర్దార్ బలదేవ్ సింగ్, విద్యాశాఖ మంత్రి మౌలానా అజద్ మున్నగువారు ఉపన్యాసములు గావించిరి.

రాజాజీ ఉపన్యాసము

శ్రీ సి. రాజగోపాలాచారిగారు యిట్లు ఉపన్యసించిరి.

భక్తులందరి బోధనలలోను ఒకే ఉద్దేశ్యము ద్యోతకమగుచున్నది. అదియేమన, మానవ సోదర బృందములో ...

లోకానకు మతము నకు సారభూతమైన దానిని అనుష్ఠింపుము' అను మూడువాక్యములలో గురునానక్ సందేశమిమిడియున్నదని మాలనాగారు చెప్పిరి. అన్ని మతములవారును ఐకమత్యముతో, శాంతముగా జీవించవలెనని గురునానక్ వాంఛించెనని ఆజాద్ చెప్పుచు దురదృష్టవశమున యిప్పుడు ప్రపంచములో పృథక్భావము ప్రబలియున్నదనిరి.

గురునానక్ నిజమైన సత్యాన్వేషియని సత్యము నన్వేషించువారు వేరు వేరుగా సంచరించవలసినవసరము లేదని నానక్ నమ్మెనని ఆయన చెప్పుచు సత్యాన్వేషణను ప్రజలకు సన్నిహితులను గావింపవలెననిరి.

సర్దార్ బలదేవ్ సింగ్

దేశ ప్రతిభను ...

...కల్పింపబడిన స్వతంత్ర భారతములో యిట్టి అనుమానములకు తావు లేదనిరి. శాంతికి, సఖ్యతకు కృషిచేయవలెనని సింగుగారు ప్రజల నుద్బోధించిరి.

ముష్టియుద్ధ విషాదము

అరుణాచలం మరణం

మదరాసు, నవంబరు 7: అరుణాచలం (38) మదరాసు ముష్టియుద్ధ వీరుడు, నిన్న సాయంకాలం పీపిల్సుపార్కు నందు సింహళంనుండి వచ్చిన పెర్రీ అనువానితో ప్రదర్శనం పోటీయందు పాల్గొని ఓడ కొండులో, పెర్రీచే దెబ్బతిని నొప్పి ఆ ఫిర్యాదు చేయగా, జనరలు ఆస్పత్రికి పంపిరి. అచట 3 గంటలలోగా చనిపోయెను. ఇతను ఎం. ఎస్. ఎం. రైల్వే ఉద్యోగి.

... మైలాపూరులో పోటీయందు ఒక వీరుడు యిట్లే చనిపోయెను.

ఆచార్య రంగా ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కావలసియున్నది. ప్రభుత్వం యీ విషయంలో సహాయపడవచ్చును." ప్రభుత్వం యీ క్రింది చర్యలను అమలు జరపటానికి తక్షణం పూనుకోవలెనని రంగాగారు సూచించారు. భూములను, తోటలను కవులుకు తీసుకొని, తుఫాను వల్ల నష్టపడిన రైతులకు సహాయకంగా, భూస్వాములు ఆ రైతులను మక్తాకొరకు నిర్బంధించరాదని ఒక ప్రత్యేక ఆర్డినెన్సు జారీ చెయ్యవలెను. భూస్వాములు యీ సంకటస్థితినుండి బయటపడటానికి సహాయకంగా 'మారటోరియం' ప్రకటించవలెను. వ్యవసాయకూలీలందరకు ఒకపక్షంరోజులకు ఉచితంగా బియ్యం సప్లయిచేయవలెను. తుఫానులో చావగా మిగిలిన పశువులను బ్రతికించుకొంటానికి యితర ప్రాంతాలనుండి వెంటనే పశుగ్రాసమును రైతులకు సప్లయి చెయ్యవలెను. ...

...నాస్తవ్యులు కే. కే. గుడిపాటి వెంకటచలంగారు 20 సంవత్సరాలపాటు ఆంధ్రోళన చేశారు. కాని వారి ప్రయత్నం ఫలించలేదు. గత కొన్ని సంవత్స...

రష్యా అమెరికా కూటాల మధ్య తాత్కాలిక సామరస్యసాధనకు సమితి అధ్యక్షుడు రోములో కృషి

ఇండియానాపోలిస్, నవంబరు 6: సోవియెట్ రష్యా, పశ్చిమ రాజ్యకూటాలమధ్య శాశ్వత పరిష్కారాన్ని గాకపోయినా, కనీసం తాత్కాలిక సంధినైనా సాధించటానికి ఐక్యరాజ్యసమితి అధ్యక్షులు కార్లోస్ రోములో ప్రయత్నించుచున్నారు. ఈవేళ ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో ఆయన ఇలా అన్నారు.

...

ప్రేమ, సహనభావము అత్యవసరము

...

వెంకట్రావుగారి వివరణ

(1 వ పేజీ తరువాయి)

...

కే. కే. గుడిపాటి వెంకట సూర్యనారాయణ గారు

...

15-వ తేదీన అంబాలా జైలులో గాడ్సే, ఆప్టేల ఉరిశిక్ష అమలు

క్షమాభ్యర్థన దరఖాస్తులకు గవర్నర్ జనరల్ నిరాకరణ

న్యూఢిల్లీ, నవంబరు 7: మహాత్మా గాంధీని హత్యచేసినందుకు, ఉరిశిక్ష విధించబడిన నాథూరాం గాడ్సే, నారాయణ ఆప్టేల పక్షాన సమర్పించబడిన క్షమాభ్యర్థన దరఖాస్తులను గవర్నరు జనరలు నిరాకరించారు.

పై ఇరువురు నవంబరు 15 అంబాలా జైలులో ఉరితీయబడతారు.

అంబాలా జైలులో ఉరిశిక్ష అనుభవించడానికి సిద్ధంగా వున్న గాడ్సే, ఆప్టేల విషయంలో జోక్యం కలిగించుకొని గవర్నరు జనరలు నిరాకరించారనీ, వారి క్షమాభ్యర్థనలు త్రోసి వేయబడినవనీ నేడు మధ్యాహ్నం 1-30 గంటలకు పత్రికావిలేఖరులకు అధికార ప్రతినిధి ప్రకటనచేశాడు. నవంబరు 15 వారు అంబాలా జైలులో ఉరితీయబడతారని కూడా ఆయన చెప్పాడు.

గాడ్సే తరపున అతని తలిదండ్రులూ, ఆప్టే పక్షాన అతనూ, అతని భార్య క్షమాభిక్షర్థనలు పంపి ఉన్నారు.

అస్సాం సరిహద్దులో పాకిస్థాన్ దురాక్రమణ

అధినివేశమంత్రికి విన్నపం

పరిస్థితిని పరిశీలిస్తానని శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ హామీ

షిల్లాంగ్, నవంబర్ 6: ఖాసీ, జైన్షియా పర్వత ప్రాంతంలో, సరిహద్దునవున్న ఒక మైలుపొడవు భారతదేశపు భూభాగాన్ని పాకిస్థాన్‌వారు ఆక్రమించినట్లు ఇక్కడి స్థానిక ప్రజలు ఈ వేళ విదేశ వ్యవహారాల తాత్కాలిక మంత్రి గోపాలస్వామి అయ్యంగారికి తెలియజేశారు. అయ్యంగారు ప్రస్తుతం ఈ సరిహద్దులో పర్యటించు చున్నారు.

గోపాలస్వామి అయ్యంగారి వెంట అస్సాం పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి నికొల్సురాయ్, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ. ఆర్. చౌదరి ఎస్. బి. దత్తా ఐ. సి. యస్., పత్రికా విలేఖరులూ వున్నారు.

స్థానిక ప్రజలు గోపాలస్వామి అయ్యంగారికి ఇలా తెలియజేశారు.

"అదిలో భారత పాకిస్థాన్ సరిహద్దు షిల్లాంగ్ సిల్హెట్ రోడ్డుమీద జావ్‌లాంగ్‌కు ... 53 వ మైలు రాతిదగ్గర వుండేది గాని 1949 జనవరి 1 వ తేదీన పాకిస్థాన్ అధికారులువచ్చి ఈసరిహద్దును లాగివేసి ఖాసీ, జైన్షియా పర్వతాలవేపుకు మరొక మైలూ, ... ప్రాంతముల ... జరిగింది. అంతే ఈ మూడు ... సరిహద్దు ... మైలూ మూడు ఫర్లాంగుల దురాక్రమణ చేశారు" అని తెలియజేశారు.

... తగిన విధంగా ... అయ్యంగారు ఆ ప్రజలకు హామీయిచ్చారు. గోపాలస్వామి అయ్యంగారు ... ఇక్కడి ... ప్రజలు ... వచ్చి ఆయనను ఆహ్వానించారు. అయ్యంగారు స్థానిక పరిస్థితులన్నీ వివరంగా అర్థం చేసుకున్నారు. వీరు రేపటిదినం కలకత్తా ... న్నారు.

ప్రధానులతో గోపాలస్వామి అయ్యంగార్ చర్చలు

షిల్లాంగ్, నవంబర్ 6: గోపాలస్వామి అయ్యంగారు నిన్న ఇక్కడికివచ్చారు. ఈ వేళ వారు, అస్సాం ప్రధాని గోపీనాథ్ బార్డొలాయ్, పశ్చిమ బెంగాల్ ప్రధాని డా॥ బి. సి. రాయ్, అస్సాం గవర్నరు శ్రీ ప్రకాశ్ గార్లను కలుసుకుని సంప్రదించారు. వీరు కాందిశీక సమస్యలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

తరువాత ఖాసీ సంస్థానాల రాయబార వర్గ మొకటి గోపాలస్వామి అయ్యంగారిని కలుసుకున్నారు.

అస్సాం గవర్నరుగారు అయ్యంగారి గౌరవార్థం విందుచేశారు. ఈ విందులో పశ్చిమ బెంగాలు ప్రధాని రాయ్ గారు, అస్సాం ప్రధాని గోపీనాథ్ బార్డొలాయ్ అస్సాం ప్రభుత్వంలోని ఇతర మంత్రులూ, అధికారులూ పాల్గొన్నారు.

కడచిన రాత్రి ... పరిషత్ సభ్యులు ... కుమార్ చౌదరి గోపాలస్వామి అయ్యంగారిని కలుసుకుని కాందిశీకసమస్యను గురించి చర్చించారు. అయ్యంగారు రేపటిదినం. గౌహతీ సరిహద్దు ప్రాంతాన్ని చూస్తారు.

రష్యా సహకారానికి ఇండియా నిరీక్షణ

స్టాలిన్‌కు పటేల్ సందేశం

న్యూఢిల్లీ, నవంబరు 6: "ప్రపంచశాంతి సంరక్షణకృషిలో సోవియట్ రష్యా నిరంతర సహకారానికై భారతదేశం నిరీక్షిస్తున్నది." అని భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయిపటేల్, అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ సందర్భమున మార్షల్ స్టాలిన్‌కు శుభసందేశం పంపుతూ తెలియజేశారు.

1917 అక్టోబర్‌లో సోవియట్ ప్రజానీకం సాగించిన విప్లవదినోత్సవం రష్యాలో నవంబర్ 7, 8 తేదీలలో జరుపబడుచున్నవి.

సర్దార్ వల్లభాయిపటేలు సందేశంలో యిలా వున్నది.

"అక్టోబర్ విప్లవం 32 వ వార్షికోత్సవసందర్భమున, భారత ప్రభుత్వం తరపున, భారత ప్రజానీకం తరపున మీ ప్రభుత్వానికి, మీ ప్రజానీకమునకు నేను శుభాకాంక్షలు సంపుతున్నాను. ప్రపంచ శాంతి సంరక్షణ కృషిలో, సోవియట్ రష్యా నిరంతర సహకారానికి, భారతదేశం నిరీక్షిస్తున్నది"

తూర్పు పంజాబ్ సరిహద్దు గ్రామంపై దాడి

అమృతసర్, నవంబరు 6: సాయుధ పాకిస్తానీయులు, పోలీసులు, అమృతసర్‌కు 28 మైళ్ల దూరంలోవున్న ఒక గ్రామంపై నవంబర్ 4 వ తేదీన దాడి చేసి, ఒక స్త్రీని గాయపరచి, ఆరు పశువులను అపహరించుకొనిపోయినట్లు, స్థానిక పోలీసులవల్ల తెలియవచ్చింది.

నిరాయుధులైన కాశ్మీర్ ప్రజలపై పాకిస్థాన్ దుండగుల దౌర్జన్యం

శ్రీనగర్, నవంబరు 6: నిరాయుధులైన కాశ్మీర్ ప్రజలపై ఆజాద్ పాకిస్థాన్ సేనలు జరుపుతున్న దౌర్జన్య చర్యలు, ఇస్లాం మతానికి తీరని కళంకాన్ని ... తెస్తున్నవి. ఈ దుర్మార్గులు తీవ్రంగా గర్హనీయులు" అని కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా యువజన జాతీయ వార్షిక సభలో ప్రసంగిస్తున్నారు.

కాశ్మీర్ ప్రజలంతా సహోదరులు ... లని, లేకపోతే వర్తకాల పాటవాన్నికి ... వస్తుందని అబ్దుల్లా హెచ్చరించాడు. ప్రజలంతా ప్రభుత్వానికి తోడ్పడాలని, ... లని ఉద్బోధించాడు.

కృష్ణా ఉభయ గోదావరి జిల్లాలలో



శ్రీ హరిపురం (సింగరాయపాలెం)లో శ్రీ చంద్రమౌళి- దిగ్భ్రమతో-తుపాను బీభత్సమును చూచుచున్నారు



మంత్రి చంద్రమౌళిగారికి ముదినేపల్లి రైతులనిన—జరిగిన జేవో జరిగినది. రెండవపంటకు నీటి ర్యములనిచ్చి మా ముదుకుకోలుకు కొత్త వెడల్పుచేయించుడు.



తుపాను తర్వాత ఆగుగొలు (గుడివాడ, ఏలూరు రోడ్డు) భగ్నయకోథ




అగుగొల్లు—'నిలువ నీడలేదు'.




శ్రీమతి సీత మహాలక్ష్మమ్మతో అరుగొల్లు ప్రజలగోడు—'పూట తిండిలేదు'.



అరుగొలు—పశువు ప్రారి కొంపలేదు—పగిలిపోని కుండలేదు—నీరు ప్రవేశించని స్థావరములేదు. అటటూ కాలుపెట్టుటకు రోడ్లు ఉపకరించేవి. అచటనే సంసారములు.



తుపానుధాటికి మునుపు జండియలో కేమన్లనిచ్చు



బందరు రైల్వేస్టేషన్ సమీపంలో వరదవల్ల కొసుకొనిపోయి. కూలిన వంతెన. ట్రేటర్ పురం మరమ్మతుచేయుటకై ప్రారంభించి కూడా దాపుకు వచ్చుటకు వీలులేకుండా ధ్వంసమైనది.

జలప్రళయం: మరికొన్ని చిత్రాలు

కాకినాడ—సామర్లకోట రైల్వేలైను తెగిపోయిన చోటు—(29 రాత్రి 11 గంటలకు గండిపడింది.) (మెట్రో)

రైల్వేలైను కూడా పాడైపోయినది. కాకినాడ పోర్టుకేషను వద్ద (మెట్రో)

కాకినాడ – సామర్లకోట రైల్వేలైను పోయిన ప్రదేశము–సర్పవరం వెంకట కృష్ణారాయపురం మధ్య (మెట్రో)


నర్సాపురం తాలూకాలోని అరటితోటల దుస్థితి

రేచుపేటలో హరిజనులయిండ్లు మునిగిపోయినవి (మెట్రో)


28–వ తేదీ రాత్రి కురిసిన వానవల్ల నర్సాపురం మొగల్తూరు రోడ్డు గండిపడి—నీరు నర్సాపురం కాల్వలోకి ప్రవహిస్తోంది.

అందరూ నిలువుగా పడిపోయిన కరెంటు స్తంభాలు, దారిపొడుగునా జలమయమై పోయిన సూర్యనారాయణమూర్తి పురంలో దృశ్యం. (మెట్రో)

గాలివానయనంతరం ప్రాణాలు దక్కించుకొని బయటపడుచున్న ఒక ముదుసలి.



చామర్లకోటవద్ద ఉండూరు గ్రామంలో వరదబాధితులకు 30-10-49 న గ్రామమునసబు శ్రీ రాములుగారు బియ్యం పంచిపెట్టటం. (మెట్రో)



కాకినాడ జగన్నాథపురం వంతెన పెద్ద వరదకోరికి వంతెన దెబ్బతిన్నది.

పశ్చిమ గోదావరి జిల్లాలో వరిపైరుకు విపరీత నష్టం

జిల్లాలో రెవెన్యూబోర్డు సభ్యుని పర్యటన

ఏలూరు, నవంబరు 6: తాడేపల్లిగూడెం, తణుకు, ఏలూరు, భీమవరం, నర్సాపురం తాలూకాలలో పర్యటించిన అనంతరం రెవెన్యూబోర్డుసభ్యుడు సి. కె. విజయరాఘవన్ గారు గత రాత్రి యిక్కడకువచ్చారు. ఆయన కొల్లేరు పరిసర ప్రాంతాలలో అనేక గ్రామాలను చూశారు. కొల్లేరు పరిసరప్రాంతాలలో 31 వేలయకరాలపైరు గత 8 రోజులు 4, 5 అడుగుల నీరు క్రింద ఉన్నదన్నారు. ఇది పూర్తిగా ధ్వంసమై పోగలదని భావించబడుతున్నది.

తాలూకాలన్నిటిలోను నర్సాపురం తాలూకా బాగా దెబ్బతిన్నది. సముద్ర తీరాన్నుండి 3,4 మైళ్ళ లోపలివరకు వరద వచ్చి ప్రూరించినను, కొన్ని పెద్దయింట్లను నష్టపరిచింది. సముద్ర పరిసర ప్రాంతాలలో నివసించే జాలైవారు తమ సర్వస్వాన్ని గోల్పోయి దిక్కులేనివారై పోయారు. ఆ ప్రాంతంలోని పశువులు, గొర్రెలు, మేకలు అన్నీ మరణించినవి. జిల్లా అంతటా రహదార్లు బాగా దెబ్బతిన్నవి. విజయరాఘవన్ చూసిన ప్రతి గ్రామంలోనుపూరిండ్లు గాలికికొట్టుకొని పోవటంగాని, కూలిపోవటంగాని కొంతభాగం దెబ్బతినటంగాని జరిగింది. జిల్లా అంతటా వరిపైరుకు తీవ్రమైన నష్టం సంభవించింది. వరిలో నాణ్యమైన రకాలు యీడ పూర్తిగా ధ్వంసమై పోయినవి. అక్కడక్కడ కూడ బాగానే నష్టం వాటిల్లింది. కొబ్బరితోటలుకూడా సముద్ర తీరప్రదేశంలో బాగా దెబ్బతిన్నవి. ఈ ప్రాంతం కొబ్బరిచెట్లలో 80% విరిగిపోటంగాని, వేళ్ళతోసహా పెకలించుకొని కూలిపోవటంగాని జరిగింది.

తణుకు, భీమవరం తాలూకాలలో అరటితోటలు పూర్తిగా ధ్వంసమై పోయినవి. జిల్లాలో మరణించిన జనసంఖ్య 59 అని విజయరాఘవన్ గారన్నారు. పంటకు సంభవించిన నష్టాన్ని గురించి యిందుకొరకు ప్రత్యేకంగా నియమించబడిన సిబ్బంది పూర్తి వివరాలు సేకరించిన పిదప, నిశ్చయంగా చెప్పవచ్చునన్నారు. నర్సాపురం తాలూకాలో జి. వెంకన్న (ఎం. ఎల్. ఏ.) గారు అధ్యక్షులుగాను, వై. నారాయణమూర్తిగారు కార్యదర్శిగాను ఉన్న తాలూకా రిలీఫ్ కమిటీవారు బాధితుల కొరకు చేస్తున్న సహాయాన్ని విజయరాఘవన్ గారు ప్రశంసించారు. ఈ సంఘం వారు స్థానిక కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి సముద్రతీర గ్రామాలలో పర్యటించుకూ, బాధితులకు రూ 2000 వరకు బియ్యం, వస్త్రం పంచిపెట్టారు. పడవలతో పాలంతీసుకొని వెళ్ళి పసిపిల్లలకు పాలు యిస్తున్నారు. ఇంతే కాకుండా ఇండ్లుకట్టుకోటానికి అవసరమైన పరికరాలను పంచిపెటుతున్నారు. జిల్లాపర్యటనలో విజయరాఘవన్ గారి వెంట జిల్లా కలెక్టరు షేక్ అహమ్మద్ జిల్లా సప్లయి ఆఫీసరు వి. నారాయణరావు, ఎస్. సూర్యనారాయణగార్లు ఉన్నారు.

కృష్ణాజిల్లాలో పర్యటన ముగించుకొన్న అనంతరం రెవెన్యూ బోర్డు ప్రథమసభ్యుడు రంగనాథన్ గారు నేటి ఉదయం యిక్కడకు వచ్చారు. అనంతరం రంగనాథన్ విజయరాఘవన్ గార్లిద్దరూ తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించటానికి కలకత్తా మెయిలులో వెళ్ళారు.

జిల్లా మొత్తం మీద యిప్పటికి వచ్చిన వార్తలనుబట్టి లక్ష ఎనభైవేల పూరిండ్లు పూర్తిగా ధ్వంసమవటం గాని, కొంత భాగం దెబ్బతినటం గాని జరిగిందని జిల్లా కలెక్టరు షేక్ అహమ్మద్ గారు ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. దీనివల్ల నష్టం దాదాపు 60 లక్షలుంటుందన్నారు. 10 వేల 5 వందల పశువులు మరణించినవన్నారు. దీనివల్ల కలిగిన నష్టం 5 లక్షలుంటుందన్నారు. 49 చెరువులు 14 బావులు బాగా దెబ్బతిన్నవన్నారు. పల్లం భూమి మొత్తం 5½ లక్షల యకరాల లోను, దాదాపు 4½ లక్షలకు పూర్తిగా గాని, కొంతభాగం గాని దెబ్బతగిలిందన్నారు. మెరకభూమి 3 లక్షల 60 వేల యకరాల లోను, లక్ష 60 వేల యకరాలకు నష్టం సంభవించిందన్నారు. బియ్యం మిల్లులు, సినిమాహాలులు, తదితర భవనాలకు సంభవించిన నష్టం దాదాపు 17 లక్షలుంటుందన్నారు. జిల్లాలో యీ తుఫాను తాకిడికి మొత్తం 59 మంది మరణించారన్నారు. ఇందులో 27 మంది వరదలవల్ల మరణించారు. తాలూకాలకు, పట్టణాలకు రిలీఫ్ కమిటీలు ఏర్పాటు చెయ్యబడినవి. ఇవి విరాళములను సేకరిస్తూ వానిని బాధితులకు ఆహారపదార్థాలు, వస్త్రం, గృహనిర్మాణ పరికరాల రూపంలో పంచిపెట్టుతున్నవి. ప్రభుత్వం ఇచ్చిన గ్రాంటు 50 వేల రూపాయలు, దిక్కు లేకుండా పోయిన పేదవారికి పోల్కంగా పంచిపెట్టబడింది. ఇదేగాక ఇండ్లు కట్టుకోడానికి కావలసిన వాసం వెంపలు, తాటిఆకులు కూడ పంచిపెట్టబడుతున్నది. (స్వ. వి.)

'ప్రభుత్వం చేయగలిగినన్ని సహాయమంతా చేయాలి'

అల్లూరి సత్యనారాయణ రాజుగారి ప్రకటన

ఏలూరు, నవంబరు 5: ఇటీవలి తుపానువల్ల పశ్చిమగోదావరి జిల్లాకే విపరీత నష్టంకలిగిందనీ, ఈ జిల్లావాసులకు ప్రభుత్వం చేయగల్గిన సహాయమంతా చేయాలనీ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రాజుగారు నేడొక ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో వారి అంశాలు తెలిపారు: తుపానువల్ల విపరీతనష్టానికి గురిఅయినవారు ఈ జిల్లావారే. తుపాను తీవ్రతాకిడి ఈ జిల్లాకే తగిలింది. వేలాది పేదప్రజ నిరాశ్రయులై పోయారు. పాలకజనం స్థితి మరీ దీనంగా, హృదయవిదారకంగా వుంది. రైతులస్థితికూడా ఘోరంగావుంది. పైరులన్నీ నాశనమయ్యాయి. పశునష్టం ఎంతో చెప్పశక్యం కాదు. కొబ్బరి, అరటి, నిమ్మతోటలు ధ్వంసమైపోయాయి. వయోవృద్ధులు పలువురు తమ జీవితాలలో ఇంతటి నష్టం ఎన్నడూ ఎరుగమంటున్నారు.

ఈ జిల్లా రైతులూ, భూస్వాములూ, ఇదివరకు వరదలబాధకు గురిఅయిన కృష్ణా, గుంటూరు, నెల్లూరు, రాయలసీమ జిల్లాలలోని తమ సోదరులకు విరివిగా ధాన్యం సప్లయి చేశారు. నేడు దురదృష్టవశాత్తూ తామే దీనస్థితిలో పడ్డారు. ఈ క్లిష్టస్థితిలో వారిని ఆదుకొనే దెవరో ఆ దేవునికే తెలియాలి. ప్రభుత్వం చేయగలిగిన సహాయానికి పరిమితులున్నాయని నాకు తెలుసు, అయినా ప్రభుత్వం చేయగలిగినంతా చేయవలసిన అవసరం వుంది.

తక్షణావసరాలు రెండుమూడింటిని గౌ. ప్రధానికి సూచింప గోరుతున్నాను.

వాసాలు మొదలగు గృహనిర్మాణ పరికరాలన్నిటినీ నిరాశ్రయులయిన ఈ ప్రజకు సప్లయి చేయగలవర్తకులను నిర్బంధించాలి. ఇందులో జాగు ఏమాత్రం కూడదు. కోఆపరేటివ్ శాఖలకు భూమి తనఖాబాండులకు, వాటికుండే నిధుల నుంచి వెంటనే ధారాళంగా తుపాను బాధితులకు అప్పులివ్వాలని ఉత్తరువు చేయాలి. నష్టపడిన ప్రాంతాల రైతులందరికీ రెమిషన్ ఇవ్వాలి, దాళవా పంట వీలైనంత ఎక్కువ మేరలో వేసేందుకు అనుమతి ఇవ్వాలి.

ప్రభుత్వముగానీ, కాంగ్రెస్ మొదలయిన అనధికార సంస్థలుగానీ ఏర్పాటు చేసే సహాయ బాధితుల సహాయనిధికి, జిల్లాలోని మోతుబరులంతా విరివిగా విరాళాలివ్వాలని కోరుతున్నాను.

బి. ఎస్. మూర్తిగారి ప్రకటన

గుంటూరు, నవంబరు 5: ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీ కాంగ్రెసు అధ్యక్షుడు బి. యస్. మూర్తి (యం. యల్. ఏ.) గారు గుంటూరు కృష్ణా జిల్లాల్లో తుపాను నష్ట ప్రదేశాలలో పర్యటనం చేసి యీ క్రింది ప్రకటన చేశారు. ఈ తుపానువల్ల జరిగిన నష్టం అపారం. ఈ ఘోర పరిస్థితుల నుండి బయట పడ్డానికి చాలకాలం పట్టవచ్చు. తుపాను మరీ విజృంభించిన ప్రదేశాలకు పోవటం యీ రోజుకు కూడ సాధ్యపడటం లేదు. పశునష్టం, పంట నష్టం, ప్రాణనష్టం చూస్తే హృదయం దద్దరిల్లి పోతుంది. వేలాది జనం ఆస్తిపాస్తి కోల్పోయి అల్లాడుతున్నారు. కొన్ని కోట్లరూపాయల పంట నష్టమయింది. అందరికంటె మరీ దెబ్బతినింది వ్యవసాయ కూలీలు, ముఖ్యంగా హరిజనులు. ఈ దురదృష్టవంతులకు వెంటనే తగిన సహాయం సమకూర్చటానికి కొన్ని చోట్ల అధికారులు పూనుకోవడం నేను స్వయంగా తెలుసుకొని సంతోషించాను. ఈ బాధితుల పునర్నిర్మాణం కోసం ప్రభుత్వంవారు కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రజాసామాన్యం అంతా కూడా వెంటనే వీరికి తగిన సహాయం చేయటానికి పూనుకోవాలి అని ప్రార్థిస్తున్నాను.

తెనాలి 'మోహన్ మైల్స్'కు ప్రభుత్వ సహాయం

మదరాసు, నవంబరు 7: తెనాలిలోని "మోహన్ మైల్స్" డైరెక్టర్లనుండి సెక్యూరిటీ బాండులను తీసుకొనుటకు పరిశ్రమల డైరెక్టరుచర్య తీసుకొనుచున్నాడు. ఆ కంపెనీ డైరెక్టరుబోర్డులో ప్రభుత్వ ప్రతినిధి లేడు అని నేడు అసెంబ్లీలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి ప్రశ్నకు పరిశ్రమలమంత్రి జవాబు ఇచ్చిరి.

ఉపప్రశ్నలకు జవాబు ఇచ్చుచూ బాండులు తీసుకొనకుండుటకు బాధ్యులయినవారిపై చర్య తీసుకొనబడునని కూడ మంత్రిగారు తెలిపిరి.

"నూతన చైనాతో బ్రిటన్ రాజీపడాలి"

"గార్డియన్" సూచన

మాంచెస్టరు, నవంబరు 5: నూతన చైనాతో రాజీపడి శాంతి సాధించడానికి ...

శిక్కు గురు ద్వారాకు శంకు స్థాపన

గురునానక్ మతప్రశంస: ప్రధాని కుమారస్వామి రాజాగారి ప్రశంస

మదరాసు, నవంబరు 6: ...

మకావో తీరంలోని చైనా పడవలు

పోర్చుగీసువారు నిరాయుధం గావించిరి

మకావో, నవంబరు 5: ...

దక్షిణకొరియాపై ఉత్తరకొరియా దండయాత్ర సన్నాహం

500 మంది కమ్యూనిస్టుల ప్రయాణం

కమ్యూనిస్టు దళానికి చంపా యిస్వనందుని హత్య

మదిర తాలూకాలో కమ్యూనిస్టు అఘాయిత్యాలు

పర్షియా మాజీ ప్రధాని హత్య

పోలీసులచే 31 మంది అరెస్టు

టెహరాన్, నవంబరు 5: ...

పరపాలిత ప్రదేశాలపై ధర్మకర్తృత్వ సంఘం శ్రద్ధ

పౌరస్వత్వాలపై నివేదికలు పంపాలని ఆదేశం

లేక్ సక్సెస్, నవంబరు 5: ...

స్వయం సమృద్ధికి గాంధిమహాత్ముని పథకము

సర్వోదయసభ సారధ్య సంఘ చర్చలు

ఫిలిప్పయిన్సులో తుపాను బీభత్సము

600 ప్రజల మరణము

ఇండోనీషియాలో దృఢప్రభుత్వం

డా॥ రోయమ్ ప్రకటన

మద్రాసు-హౌరాల మధ్య రైల్లు

8-వ తేదీనుంచి సరాసరి నడక

ఇండోచైనా సరిహద్దుకు జరుగగల ప్రమాదం

యుగోస్లావియాకు విమానాలు పెట్రోల్ సప్లయి

కొద్దిరోజులలోనే ప్రారంభమవుతుంది

జపాను శాంతి ఒడంబడిక

ప్రతిబంధకాలు

మలయాలో గెరిల్లాల దౌర్జన్యం

పారిస్‌లో నెహ్రూ జన్మదినోత్సవం

సంస్థానంలోకి వైట్ ఆయిల్ దిగుమతి నిషేధం

సంస్థాన గ్రామాల్లో ఆర్థిక పరిస్థితుల దర్యాప్తు

హైదరాబాదుకు వి. పి. మీనన్ ప్రయాణం

బీబీనగర్ కేసు విచారణ

సర్దార్ పటేల్

అమెరికా బంగారు నిల్వల తరుగుదల

అమెరికాలో కార్మిక సంఘాలు

సభ్యులు కమ్యూనిస్టులు కామని ప్రమాణాలు చేయాలి

గద్వాలలో పెద్దపెట్టున అల్లర్లు

మొహరం సందర్భంలో ముస్లింల దౌర్జన్యం

కాకినాడ-సామర్లకోట రైలు మార్గం

విజయవాడ నుంచి గుంటూరువరకూ రైల్బస్సు

ఇల్లినాయిస్ రైతులతో నెహ్రూ

అమెరికా ప్రజాప్రతినిధి సభలో నెహ్రూ ప్రసంగం

ఆదివారం ఆలిండియా రేడియో ద్వారా ప్రచారం

నేపాలులో ని భారత రాయబారి

బొంబాయిలో అనుమానంపై 750 మంది అరెస్టు

చౌకార గిడ్డంగుల సోదా

ప్రపంచ బియ్యం వ్యాపారంపై ఆంక్షలుండవు

గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణానికి ఆటంకం

ప్రధాని నెహ్రూకు స్పింగార్న్ పతకం

నీగ్రో ప్రాంతంలో గౌరవ బహూకరణ

వర్ణజాతులకై చేసిన సేవా పరిగణన

న్యూయార్కు, నవంబరు 6: అమెరికాలోని న్యూయార్కు నగరమునందు నీగ్రో జాతివారు నివసించెడి ప్రాంతమును చూడటకు నిన్న పండిట్ జవహర్లాలు నెహ్రూగారు వెళ్లిరి. నీగ్రోల అభ్యుదయమునకై సేవ చేసిన వారికి ఒసంగబడు స్పింగార్న్ అను పతకం పండిట్ నెహ్రూగారికి యివ్వబడెను. నీగ్రోజాతివారి అభి...

పెదపసుపుల గ్రామ మేజస్ట్రేటు హత్య

కమ్యూనిస్టుల దౌర్జన్య పర్యవసానం

ప్రొద్దుటూరు, నవంబరు 5: పెద్దపసుపుల గ్రామ మేజస్ట్రేటు ఎస్. సుబ్బారెడ్డి గారు మొన్న సాయంత్రం జమ్మలమడుగు నుంచి సైకిలుమీద స్వగ్రామంపోతుంటే కమ్యూనిస్టులు గొడ్డళ్ళు, కత్తులు పట్టుకొని ... రూ. 150/-లు ... తెలిసింది.

తెనాలిలో రివాల్వర్లు దొరకిన కేసు

మున్నంగి గ్రామమునసబు అరెస్టు

మదరాసు 'రివాల్వర్ల వరదన్' ప్రసక్తి

తెనాలి పురపాలక సంఘ ఉపాధ్యక్షత

డా॥ చంద్రమౌళి సత్యనారాయణ గారి ఎన్నిక

తెనాలి, నవంబరు 4: ...

ఆస్ట్రేలియాకు రావలసిందిగా చర్చిల్‌కు ఆహ్వానం

మైసూరు ఖజానా విలీనీకరణకు కౌనసిల్ ఆమోదం

"మద్రాస్ తమిళులదేనని నాయక త్రయ నివేదికే ధ్రువపరచింది"

షణ్ముఖంచెట్టిగారి విపరీతవాదన: తిరుపతివరకూ తమదేనని తమిళసభాతీర్మానం

మదరాసు, నవంబరు 6: మదరాసు రాష్ట్రమును భాషా ప్రయుక్తముగా విభజించవలెననియు, అందులో ముఖ్యముగా వెంటనే నూతన రాజ్యాంగము అమలుకు వచ్చులోగా ఆంధ్రరాష్ట్రమును ఏర్పరచవలెననియు, మదరాసు నగరము తమిళ ప్రాంతములోనే వుంచవలెనని ఉద్ఘాటించుచు నిన్న సాయంత్రం గోఖలే హాల్‌లో జరిగిన బహిరంగ సభ తీర్మానించినది.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ షణ్ముఖంచెట్టిగారు ...

... చెప్పిన సంగతిని వారికి గుర్తుచేయుచున్నాను. అదీగాక ఆంధ్రులు మదరాసుపై హక్కును శాశ్వతముగా వదులుకొనవలెనని కూడా ప్రకటించియున్నది. అంతే మదరాసు తమిళులదని కమిటీ ప్రకటించినట్లే అని శ్రీ షణ్ముఖంచెట్టి చెప్పిరి.

శ్రీ అవినాశిలింగం చెట్టియార్ తరువాత ఈ క్రింది తీర్మానమును ప్రతిపాదించిరి.

"పాలనా సౌకర్యము కొరకు, ఆయా భాషల, విజ్ఞానాభివృద్ధికొరకు బహు భాషాప్రాంతమైన మదరాసు ...

అధ్యక్షోపన్యాసం

జ్యూట్ వస్తువుల కంట్రోలు ఆర్డినెన్సు

అటంబాంబుకు 4 మైళ్ల దూరంలో భయంలేదు

హిందీ ప్రేమీమండలి చతుర్దశ వార్షికోత్సవం

"చెన్నపట్నం ఉత్తర, దక్షిణ భాగాలు కావాలి; లేదా ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పడాలి"

ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ చేయవలసిన నిర్ణయంగురించి చెన్నపట్టణాంధ్రుల తీర్మానం

నాయకత్రయ నివేదికకు తమిళ నాయకుల వ్యాఖ్య: ప్రకాశంగారి ఖండన

"రాష్ట్రకాంగ్రెస్ సంఘమువారు లోగడ చేసిన నిర్ణయమునకు వ్యతిరేకము రాకుండా చూచుకొని ముందు కార్యక్రమము గురించి ఆలోచింపవలసియున్నది. ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రకాంగ్రెస్ సంఘము ఆంధ్రప్రజాపరిషత్ తీర్మానములో కోరినట్లుగాని, థార్ కమీషన్ సిఫార్సుల కనుగుణముగగాని రాష్ట్రనిర్మాణము జరుగవలెనని కోరవలెను. ఇట్లు కోరుచు నిర్ణీతకాలమువరకు ఆంధ్ర తమిళ రాజధానులు మద్రాసులోనే ఉండవలెననియు మద్రాసు నగర పరిపాలనకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయవలెననికూడ స్పష్టము చేయవలసియుండును" అని శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు ఆదివారం సాయంత్రం మెమోరియల్ హాలులో ఆంధ్ర సరిహద్దు సంఘ యాజమాన్యమున జరిగిన బహిరంగసభాధ్యక్ష పీఠమునుండి హెచ్చరించిరి.

సభకు నగరమునందలి ఆంధ్రులు పలువురు హాజరైరి. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణముగురించి శంకరశాస్త్రిగారు ప్రతిపాదించిన తీర్మానము ఏకగ్రీవముగ సభవారామోదించిరి.

శ్రీ ప్రకాశం పంతులుగారు దీర్ఘోపన్యాసము చేయుచు ఇట్లు చెప్పిరి:-

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము 11వ తేదీన విజయవాడలో సమావేశమై ఏమి నిర్ణయమునకు రాగలదని మేయిలు ప్రతి కార్యవర్గ ఇటీవల మదరాసు ప్రధాని [...]

మిగిలిన రాష్ట్రముల సమస్య పరిష్కారము కాకుండా, మదరాసు విషయమై తేలకుండా ఆంధ్రరాష్ట్రమును అంగీకరించిన చాల ప్రమాదము రాగలదనిరి.

డాక్టరు పట్టాభిగారి ప్రకటనను గురించి ఆ మాటలు ఎంతవరకు నమ్మకముగా అనుమానముగా వున్నదని, రాజ్యాంగములో మదరాసునగరము కూడ నమోదు కావలెననిరి.

తరువాత కె. శంకరశాస్త్రిగారు రాజ్యాంగం ఆమోదించులోగా ఆంధ్ర, కర్నాటక, కేరళ, తమిళ రాష్ట్రములను ఏర్పరచవలెననియు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము విజయవాడలో జూలై 26 న మదరాసును స్వయం సరిహద్దుగా ఉత్తర, దక్షిణ మదరాసులుగ విభజించవలెనని లేదా మదరాసు విషయం థార్ కమిటీ సిఫార్సు ననుసరించి చేయవలెనని కోరుచున్న తీర్మానమును ప్రతిపాదించిరి.

ఈ తీర్మానముపై మాట్లాడుచు శ్రీ యస్. వి. రామమూర్తిగారు జూలై నెలలో విజయవాడలో చేసిన తీర్మానమున్నది. ప్రకాశంగారు చేసిన మూడు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు వున్నవి. విజయవాడ తీర్మానమును అంగీకరించిన అందరికీ సమ్మతముగా వుంటుంది. ప్రకాశంగారి సూచనలలో ఏదేనొకదానిని అంగీకరించిన ఆశయములకు సమ్మతముగా [...]

[...]

శ్రీ రయతుల నాకల రంగయ్య సోము సుందరరావు ప్రభృతులు కూడ ఉపన్యసించిరి.

దేశంలో అవతరించిన అన్ని ఉద్యమాల్లో సూపాల్గొని ప్రజాసేవకు జీవితాన్ని అంకితమిచ్చిన ఆచార్య రంగాగారు

నవంబరు 14 భారత ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినం. అంతకు సరిగా ఒక్క వారం ముందు, సర్దార్ పటేల్ జన్మదినమునకు సరిగ్గా ఒక్క వారను తరువాత నవంబరు 7 ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు, కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు అయిన ఆచార్య రంగా జన్మదినం. ఈనాడు గోగినేని రంగనాయకులు బి. లిట్ (ఆక్సన్) అంటే ఆచార్య యన్. జి రంగా అని ఎంతమందికి తెలుసునో చెప్పడం కష్టం. దాదాపు పాతిక సంవత్సరాలక్రితం ఆంధ్ర విద్యార్థిమహాసభ గుంటూరులో సమావేశమైనప్పుడు, చేతిలో కర్ర, నోట్లో పైపు, నుంచి ఖరీదైన సిల్కు సూటు, ధరించి సభావేదికపై కూర్చున్న 'ప్రొఫెసర్ రంగా'ను చూచి, ఆ తరువాత ఇవాళ మళ్ళీ చూట్టం తటస్థిస్తే ఎవరెన్ని చెప్పినా, చివరికి ఆయనే "అప్పటి ప్రొఫెసర్ రంగానే నేను" అని చెప్పినా నమ్మడం కష్టం.

రంగాగారు, వారి పెద్దల కలలు ఫలించివుంటే ఐ. సి. యస్. పరీక్షఇచ్చి ఇప్పుడు ఏ రివెన్యూబోర్డు మెంబరుగానో లేకపోతే కేంద్రప్రభుత్వంలో ఏ హైనాన్స సెక్రటరీగానో వుండవలసింది పోనీ ఇంగ్లండ్‌నుంచి తిరిగి రాగానే ప్రాచ్య ఆర్థిక శాస్త్రం [...] వుండవలసింది. అదీగాక చిన్ననాటి ఆయన "వీరేశలింగంగారిపై అభియానం" ఆయన గురువుగారి బాటలు క్రమంగా అభివృద్ధి అయి ఉంటే ఏ బ్రహ్మసమాజం గురువుగానో లేక గ్రామపెద్దగానో, సంఘ సంస్కారధ్యేయ ప్రచారకుడిగానో ఉండవలసింది.

ఇది ఏదీగాక చివరికి ఆయన ప్రజా సేవకుడైనాడు. 1930 లో జమీందారీ రైతు ఉద్యమంలో ప్రవేశించారు. అప్పట్నుంచి ఇప్పటివరకూ వారు ఎన్ని ఉద్యమాల్లో చేరినా, ఎన్ని ఉద్యమాలకు సారథ్యం వహించినా రైతు ఉద్యమమే వారికి ప్రధానం. తనకు సభ్యత్వంగల సంఘం, తనకు అధికారమిచ్చే పదవి, రైతు శ్రేయస్సును సాధించడానికి ఎంతవరకు ఉపయోగపడును అన్నదే ఆయన తనకు తాను వేసుకునే ప్రశ్న. ఆ ప్రశ్నకు తగిన సమాధానం దొరికితేనే ఆయన వాటిని అంగీకరిస్తారు. గాంధిగారికి రామ నామస్మరణ అయినట్లు రంగాగారికి రైతు నామస్మరణ "తారక మంత్రము" అయింది. ఆయన ఏ కాంగ్రెస్‌లో ఉన్నా అది భారత దేశంలో నూటికి 90 మందిగా ఉన్న "కిసాన్ కాంగ్రెస్"గా వ్యవహరించితేనే ఆయనకు తృప్తి.

భారత దేశంలో కార్మిక, కర్షక ప్రజా రాజ్యాన్ని స్థాపించడం రంగాగారి జీవితాశయం. అందుకు ఆయన దాదాపు అన్ని పక్షాలవారితోనూ వివాదం పెట్టుకున్నారు. మితవాది అనిపిస్తే సోషలిస్టులు, కమ్యూనిస్టులు కాదన్నారు. ఆతివాది అని కాంగ్రెస్ వారు, ఒకప్పుడు జస్టిస్ పక్షం వారూ వద్దన్నారు. ఆఖరుకు అందరూ ఇప్పుడు ఆ లక్ష్యాన్ని అంగీకరించారు. అయినా రంగాగారి మనస్సుకు శాంతిలేదు. రైళ్లలో ప్రయాణం చేస్తూ అందులో మూడవతరగతి పెట్టెల్లో పత్రికలకు ప్రకటనలు, ఇంటర్వ్యూలు వ్రాస్తూ, తాను స్థాపింపవలచిన కొత్త సంఘానికి నిబంధనావళిని తయారుచేస్తూ, మధ్యలో మిత్రులకు ఉత్తరాలు వ్రాస్తూ, రైల్లో కన్పించిన పాసెన్సర్లకు పలకరిస్తూ, ఏవో కష్టాలు చెప్పుకోవచ్చిన రైతుల్ని ఓదారుస్తూ ఉండువారు ఒక్క నిమిషం ఎలా ఊరుకోగలరు? 1934 కేంద్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కార్లు ప్రచారానికి బయలుదేరితే కారు 40 మైళ్ల వేగంతో పోతున్నా జనకసీట్లో కూర్చొని "పోనీ పోనీ" అని అదిలిస్తూ ఉంటే వీరు గాంధిగారి అహింసా సిద్ధాంతాన్ని ఎలా అనుసరించ కలుగుతారా అనిపించింది.

రంగాగారు 1900 సంవత్సరం నవంబరు 7వ తేదీన గుంటూరు జిల్లా నిడుబ్రోలు గ్రామంలో జన్మించారు. అప్పట్నుంచి ఇప్పటివరకూ వారిజీవిత గాథను వ్రాయడం వారి కొక్కరికే సాధ్యం. రంగాగారు లండనులో చదువు పూర్తిచేసుకొని స్వదేశానికి తిరిగి వచ్చినప్పటినుంచి ఇవాలిటి వరకు రంగాగారు ఎన్ని సంఘములను స్థాపించి, పెంచి, పోషించి పెద్దవాటిని చేశారో చెప్పలేము. గ్రంథాలయ ఉద్యమం, పంచాయతీ ఉద్యమం, హరిజనోద్యమం, సహకార ఉద్యమం, కార్మిక కర్షక ఉద్యమం, చేనేత పారిశ్రామికుల ఉద్యమం, కాంగ్రెస్ ఉద్యమం, ఈ విధంగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు [...]

[...]

చేసే నిర్ణయంపైన ఆధారపడిఉంది. ఎట్టి గురుతర బాధ్యతలనైనా నిర్వహించగల సామర్థ్యం రంగాగారికి ఉంది. రాజకీయ జీవిత రంగంలో లేకపోయినా, ఇటీవల కొంత ప్రాకి కొన్ని కూడా ఆలవర్చుకున్నారు. అందువల్ల వారు రాష్ట్ర కాంగ్రెసు సరియైన నిర్ణయం చేయడానికి తోడ్పడతారనే నేడు యావదాంధ్రయూ ఆశిస్తున్నది.

రంగాగారిని గురించి మనం ఎన్ని చెప్పినా, భారతీదేవిగారిని గురించి చెప్పకపోతే అగాన పూర్తిగాదు. ఒకప్పుడు భారతీదేవిగారుకూడా ముందుకువచ్చి విశేషంగా రాజకీయోద్యమాల్లో పాల్గొంటూ ఉండేవారు. అనారోగ్యంవల్ల వెనకనే ఉండి నిష్పాక్షికదృష్టితో అన్ని విషయాలూ విచారించి సలహా ఇస్తున్నారు. రంగాగారిని మనం ఏమడిగినా "భారతీదేవి ఏమన్నారు?" అంటారు. [...] తంలో భారతీదేవిగారు ఎలాంటి ప్రాధాన్యం వహించిందీ గ్రహించడానికి. అయినా రంగాగారు పట్టుగుని పదిరోజులు ఇంటి పట్టునవున్నట్లు కన్పించదు. అదే ఉభయుల ఔన్నత్యానికి కారణభూతమైందేమో కూడా!

"ప్రత్యేకరాష్ట్ర సంపాదనకు ఆంధ్రులు ఈ అవకాశాన్ని వదులుకోరాదు"

కాంగ్రెస్‌కార్యదర్శి కళా వెంకట్రావుగారి హెచ్చరిక

చెన్నపట్నం, నవంబరు 7: "నాయకత్రయ నివేదిక నాగీకరించి ప్రత్యేక రాష్ట్రమును పొందుటకు తమకు గల ఈ యవకాశమును ఆంధ్రులు పోగొట్టుకొనరాదు" అని అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు నిన్న మధ్యాహ్నం పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ చెప్పారు. శ్రీ వెంకట్రావుగారు నిన్న ఉదయం విజయవాడ నుండి మదరాసువచ్చారు. కోస్తాజిల్లాల్లో కలిగిన తుపాను నష్టం గురించి ప్రధాని కుమారస్వామిరాజాగారితో సంప్రతించినారు. వారు స్వయంగా చూచిన నష్టవివరాలను ప్రధానికి నివేదించారు. [...]

శాసన సభ్యుల కాంగ్రెసు పార్టీ సమావేశం

ప్రజారక్షణ చట్టం 2 సం॥ల వరకే నని నిర్ణయం

మదరాసు, నవంబరు 7: శాసన సభ్యుల కాంగ్రెసు పార్టీ నిన్న సాయంకాలం నాయకుడు కుమారస్వామి రాజాగారి అధ్యక్షతన సమావేశమైనప్పుడు, ప్రభుత్వం వారు ప్రతిపాదించిన ప్రజారక్షణ చట్టము 2 సం॥ల వరకే అమలు నందుండవలెనని తీర్మానించడమైనది. మొత్తం 231 సభ్యులలో 92 మంది హాజరయ్యిరి. [...]

వరంగల్లుజిల్లా కమ్యూనిస్టు అరెస్టు

[...]

[...]

ప్రకటన

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా జగ్గయ్యపేట గ్రామంలో సుమారు 5-50 సెంట్ల స్థలములో 6 సంవత్సరముల క్రిందట కట్టబడిన శ్రీ వెంకటేశ్వర రైస్, జిన్నింగ్ & గ్రౌండునట్ ఆయిల్ మిల్లు కంపెనీ జగ్గయ్యపేట ఫ్యాక్టరీని 14-11-49 తేది లగాయతు ది 30-9-1951 వరకు నిర్వహించుకునే లీజు హక్కును సదరు మిల్లు ఆఫీసు బిల్డింగ్ వద్ద ది 14-11-1949 తేది సాయంత్రము 4 గంటల నుండి వేలము వేయబడును. సదరు ఫ్యాక్టరీలో 85 H.P. కెన్నస్ బాయిలర్ సింగిల్ సిలెండరు, రస్టన్ ప్రొజక్టరు, 85 H. P. స్టీం ఇంజన్ యున్నూ, కనకరాజు డికార్టికేటరు, దానికి సంబంధించిన పరికరములున్నూ, రైస్ సిస్టము న్నూ 5 యొక్క ఎల్లర్లున్నూ, ఆయిల్ ప్రెస్సులున్నూ, మడ్డిపిండి త్రొక్కు మరాటమున్నూ సదరు మిషనరీలకు సంబంధించిన బిల్డింగ్ లున్నూ, ఆఫీసుకొట్టు వగైరాలున్నూ కలవు. పాటపాడదలచినవారు వేలపు షరతులు యీ దిగువవారివల్ల తెలుసుకొనవలయును.

ఇట్లు
యేజంట్లు:
(1) స్వామి సత్యనారాయణ,
(2) నకిరికంటి పెదరాజయ్య,
జగ్గయ్యపేట, తేది 4-11-1949.

బెంగాల్ నాగపూర్ రైల్వే

చేతితో వడికి లేదా చేతితో నేసి ప్రెస్‌లో ప్యాక్ చెయ్యని చేనేత గుడ్డలకు, ఖద్దరుకు తగ్గింపు రేట్లు.

1949 నవంబరు 1వ తేది నుండి చేతితో వడికి లేదా చేతితో నేసి ప్రెస్‌లో ప్యాక్ చెయ్యని చేనేతగుడ్డలకు, ఖద్దరుకు రైల్వే మీద దిగువరీతిని చార్జి చేయబడును:-

గుడ్స్ బండిమీద ... రైల్వేవారి జవాబు దారీమీద 10 వ తరగతి.
స్వంతవారి జవాబు దారీమీద 9 వ తరగతి.
ప్యాసెంజరు లేదా... స్వంతవారి జవాబు
పార్సెళ్ళ బండ్లమీద దారీమీద పార్సెలు రేట్లలో సగము.

సరుకుపంపువారు సరుకుతోపాటు పంపు చీటీ (ఫార్వార్డింగ్ నోట్) మీద సరుకు యొక్క సరైన వివరణ దిగువ తెల్పిన విధముగ ఇవ్వవలెను:-

"చేనేతగుడ్డ లేక "ఖద్దరు" (ఏదైన, అది), చేతితో వడికినది లేదా చేతితో నేసినది-ప్రెస్‌లో ప్యాక్ చెయ్యబడనిది".

స్పష్టంగా డిక్లరేషను ఇచ్చినట్లు తెలిసినసందర్భమున, గుడ్సుబండి లో బుక్ చేసినప్పుడు అన్ని తరగతులలో హెచ్చు తరగతి రేటుకు రెట్టింపు చార్జి చెయ్యబడును, ప్యాసెంజరు లేదా పార్సెల్సు రైయినులో బుక్ చేసినప్పుడు పార్సెల్సురేటు పూర్తి రేటుకు రెట్టింపున చార్జి చెయ్యబడును. అట్టి అబద్ధపు డిక్లరేషను ఇచ్చినవారు 1890 వ సం॥ పు ఇండియన్ రైల్వేల ఆక్టు IX, సెక్షను 106 క్రింద ప్రాసిక్యూషను కూడా చేయబడుదురు.

ఈ తగ్గింపు 1950 మార్చి 31 వరకు అమలునందుండును.

చీఫ్ కమర్షియల్ మానేజరు.

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras